పేదలు, పెత్తందార్ల మధ్య ఎన్నికలు

- ధర్మాన్ని గెలిపించి జగన్‌కు మద్దతివ్వండి
- ప్రజలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పిలుపు
- 474 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



21వ వార్డు ఇన్‌చార్జ్ కత్తె పెద్దన్న ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన 154 కుటుంబాలు



ధర్మవరంలోని వివిధ వార్డుల నుంచి నగేశ్‌చౌదరి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన 70 కుటుంబాలు

ధర్మవరం: ఈసారి పేదలు, పెత్తందార్ల మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పేదల పక్షాన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిస్తే.. పెత్తందార్ల తరఫున నారా చంద్రబాబునాయుడు నిలిచారన్నారు. జగన్‌కు మద్దతిచ్చి ధర్మాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 23వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ ఎస్‌పీ బాషా ఆధ్వర్యంలో 250 కుటుంబాలు, 21వ వార్డు ఇన్‌చార్జ్ కత్తె పెద్దన్న, కౌన్సిలర్ ఆదిలక్ష్మిల ఆధ్వర్యంలో 154 కుటుంబాలు, నాగేశ్‌చౌదరి, నాగలూరు నందల ఆధ్వర్యంలో 70 కుటుంబాల చొప్పున మొత్తం 474 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే కేతిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మూడు ప్రాంతాల నుంచి పార్టీలోకి చేరిన వారిలో ప్రధానంగా 23వ వార్డు నుండి గుద్దిటి నారాయణస్వామి, ఆంజనేయులు, దండ్ల హనుమంతు, భీమరాజు శ్రీనివాసులు, గోనుగుంట్ల రమేష్‌నాయుడు, 21వ వార్డు నుంచి నాగరాజు, చింతా సూర్యనారాయణ, లక్ష్మణ్ణ, బాబా ఫకృద్దీన్, చంద్ర, వివిధ కాలనీల నుంచి నంద, వంశీ, రవి, వెంకటేశ్, రవిచౌదరి, నారప్ప, ధనుంజయ్ తదితరులు ఉన్నారు.

పేదలకు కొండంత అండ

జగనన్న సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఈ ఐదేళ్లలో పేదలకు కొండంత అండగా ఉన్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పేర్కొన్నారు. నవరత్నాల సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించి పేదల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. అమ్మ ఒడి ద్వారా పిల్లల చదువులకు సాయం అందిస్తూ, జగనన్న, విద్యా, వసతి దీవెన ద్వారా పిల్లలకు ఉన్నత చదువులకు తోడ్పాటును అందించారన్నారు. నాడు– నేడు ద్వారా విద్యా రంగంలో విప్లవాత్మక అభివృద్ధిని తెచ్చి ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేశారన్నారు. ప్రతి 30 వేల జనాభాకు ఒక ఆస్పత్రి ఉండే విధంగా ధర్మవరంలో అర్బన్‌హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికీ ఒక విలేజ్ క్లినిక్, మదర్ అండ్ చైల్డ్ ఆస్పత్రిని నిర్మించి సంక్షేమం, అభివృద్ధిలో ధర్మవరాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపారన్నారు. నేతన్ననేస్తం పథకం ద్వారా ప్రతి ఏటా చేనేత కార్మికులకు రూ.24 వేల చొప్పున ఒక్కో కుటుంబానికి ఐదేళ్లలో రూ.1.20 లక్షల సాయాన్ని అందించారన్నారు.

జగన్ సీఎం అయితేనే పేదలకు సంక్షేమం

రానున్న ఎన్నికల్లో పేదల పక్షాన పోరాడుతున్న జగనన్నకు ప్రజలంతా మద్దతు తెలిపి మళ్లీ సీఎంను చేస్తేనే పేదలకు సంక్షేమం కొనసాగుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి తెలిపారు. పెత్తందారుల పక్షాన నిలిచే చంద్రబాబుకు పొరపాటున అధికారం ఇస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనన్నారు. అవ్వాతాతలకు వలంటీర్ల ద్వారా ఇంటి వద్దే పింఛన్ అందకుండా చంద్రబాబు తన మనుషుల ద్వారా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించినదే ఇందుకు నిదర్శనమన్నారు. పింఛన్ అందకుండా లబ్ధిదారులు బాధపడుతుంటే చంద్రబాబు రాక్షసానందం పొందుతున్నారన్నారు. ఇక టీడీపీ పొరపాటున అధికారంలోకి వస్తే ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా పేద ప్రజలకు అందించరని, జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీకి తెగబడతారని అన్నారు. ప్రజలు తమ సంపూర్ణ మద్దతు వైఎస్సార్‌సీపీకి అందించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, నీలూరి ప్రకాష్, మున్సిపల్ వైస్‌చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్‌లు కత్తె ఆదిలక్ష్మి, చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్,అత్తార్ జిలాన్‌బాషా, వార్డు ఇన్‌చార్జ్‌లు ఎస్‌పీ బాషా, కత్తె పెద్దన్న, బడన్నపల్లి కేశవరెడ్డి, కాచర్ల అంజి, చాంద్‌బాషా, ఉడుముల రాము, గొట్లూరు మారుతి, డీ చెర్లోపల్లి క్రిష్ట, ఇందుకూరు నారాయణరెడ్డి, పత్యాపురం నగేశ్‌చౌదరి, నందు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వన్స్‌మోర్ సీఎం జగన్



తాడిమర్రిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

తాడిమర్రి: ప్రజల బాగు కోసం నిత్యం పరితపిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ప్రజలను కోరారు. తాడిమర్రిలో శుక్రవారం ఆయన డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వైటీ చంద్రశేఖర్‌రెడ్డిలతో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమం నిర్విఘ్నంగా సాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జొల్లిరెడ్డి అశ్వర్థ, మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయ మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, ఉప సర్పంచ్ తాడిమర్రి రమణారెడ్డి, నాయకులు బండారు పెద్దఓబిలేసు, తాడిమర్రి శ్రీధర్‌రెడ్డి, మారక శివారెడ్డి, ఆర్వేటి కాటమయ్య, కో ఆప్షన్ సభ్యుల బాబాఫక్రొద్దీన్, బీసాని లక్ష్మన్న, మదమంచి మల్లికార్జున నాయుడు, సల్లాపురం బాలరమణారెడ్డి, పాటిల్ ప్రకాష్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఆనందరెడ్డి, సర్పంచులు కుంటాల పుల్లయ్య, శెట్టిపల్లి వెంకటనారాయణరెడ్డి, మంజుల నారాయణస్వామి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి పలువురు వైఎస్సార్‌సీపీలోకి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి

ముదిగుబ్బ: మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు రాము, ప్రకాష్, సాయిరాం, ప్రసాద్, దనుష్, చంద్ర, జయచంద్ర, సాయికుమార్ తదితరులు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వీరు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే లాభసాటి వ్యవసాయం

పుట్టపర్తి టౌన్: కాలానుగుణంగా మారుతున్న వ్యవసాయ పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉంటే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య తెలిపారు. నూతన, కృత్రిమ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల తిరుపతి శిక్షణ విద్యార్థులు బీడుపల్లిలో వ్యవసాయ పంటల రకాలు, వాతావరణం, స్థితిగతులు నూతన వ్యవసాయ పద్ధతులపై చిత్రపటాలు వేసి రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ రామసుబ్బయ్య హాజరయ్యారు. విద్యార్థులు గ్రామంలో వేసిన వ్యవసాయ స్థితిగతుల చిత్రపటాలు రైతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేల రకాలను బట్టి సరైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. పంట వేయడానికి సమయం, వాతావరణం ముఖ్యమన్నారు. నూతన పద్ధతులు పాటిస్తే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచిందన్నారు. కార్యక్రమంలో రైతలతో పాటు తిరుపతి వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంపై అసంతృప్తి

ఎన్పీకుంట: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన ఏఎన్ఎమ్, ఎంఎల్‌హెచ్‌పీలపై డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్రకుమార్‌నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి, ఓపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎమ్‌లు పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఆస్పత్రిలో మౌలిక వసతులు కల్పించాలని, నీటి వసతి ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ ఆసియా, డాక్టర్ ఆనంద్‌వర్ధన్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న గెలుపులో భాగస్వాములవుతాం

పుట్టపర్తి అర్బన్: వైఎస్సార్‌సీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చామని, జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి అధికారంలోకి తేవడానికి తాము కూడా భాగస్వాములవుతామని వలంటీర్లు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి మండలం కప్పలబండ గ్రామ వలంటీర్లు ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లి మూకుమ్మడి రాజీనామా పత్రాలను ఎంపీడీఓ నాగేశ్వరరెడ్డికి సమర్పించారు. ఇక నుంచి తాము జగనన్న గెలుపు కోసం ఎన్నికల్లో ప్రచారం చేస్తామన్నారు. రాజీనామా సమర్పించిన వారిలో ఫణీంద్ర, సాయికృష్ణ, చిన్నమ్మ, నందిని, శ్యామల, నరసింహులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నరసారెడ్డి, చంద్రశేఖర్, నరసప్ప, రత్నమ్మ, సరోజమ్మ, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

పది మంది వలంటీర్ల రాజీనామా

అమడగూరు: జౌకలకొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పది మంది వలంటీర్లు శుక్రవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. తమ అభిమాన ముఖ్యమంత్రి జగనన్న, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తామన్నారు. రాజీనామా చేసిన వారిలో మహేష్, మమత, చంద్రమోహన్, వెంకటరెడ్డి, రమణ, దేవరాజ్, అశోక్‌కుమార్, రెడ్డెప్ప, మురళి, శశిధర్ ఉన్నారు.

క్లుప్తంగా

నేడు ఎన్నికల ప్రచారం

అమడగూరు: గుండువారిపల్లి సచివాలయ పరిధిలోని గుండువారిపల్లి, సోలుకుంట్ల, మామిడిమాకులపల్లి గ్రామాలలో శనివారం ఉయదం 7.30 ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. మండల వ్యాప్తంగ ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వైభవంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ట



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

బత్తలపల్లి: రాఘవంపల్లిలో శుక్రవారం దుర్గామాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో దుర్గామాత విగ్రహాన్ని వేదపండితులు శ్రీకాంత్‌శర్మ, ధనుంజయశర్మల మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రతిష్టించారు. వేడుకలకు గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి హాజరయ్యారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి



నివాళులర్పిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని సత్యసాయినగర్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త వన్నూరప్ప గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి వెళ్లి కార్యకర్త మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రమాదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు వడ్డే బాలాజీ, దేవరకొండ రమేష్, తోపుదుర్తి వెంకట్రాముడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరామర్శ



మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రానికి చెందిన వార్డెన్ నాగరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం మృతుడి భార్య వెంకటలక్ష్మి వారి కుమారులు, కుమార్తెను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోవిందరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి, నాయకులు గాలి శ్రీనివాసరెడ్డి, తాతిరెడ్డి, నరసింహా రెడ్డి, పుల్లారెడ్డి, ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, మనేరు నరసింహులు, రామకృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం విద్యార్థికి అరుదైన గౌరవం



పిన్ను అనిల్‌కుమార్

ధర్మవరం: ధర్మవరం పట్టణానికి చెందిన పిన్ను అనిల్‌కుమార్ అనే విద్యార్థి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఎలైట్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు అర్హత సాధించాడు. ఎన్ఐఎస్ఎంలో అత్యధిక సర్టిఫికేషన్స్ సాధించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో, మోస్ట్ క్వాలిటీస్ ప్రొఫెషనల్ క్యాటగిరిలో ఎలైట్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు నమోదు చేసినట్లు శుక్రవారం తెలిపారు. రెండు రికార్డులు 28 ఏళ్ల వయసులోనే అనిల్ కుమార్ సాధించడం హర్షణీయమని ధర్మవరం ప్రముఖులు అభినందించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

ఓడీచెరువు : నియోజకవర్గంలోని పలు తండాల్లో ఎస్టీ సెల్ నాయకులు శుక్రవారం పర్యటించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. జనరంజక పాలన కోసం వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు శ్రీనివాస నాయక్, రవి నాయక్, రమణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కావమ్మ ఆలయానికి విరాళం

ఎన్పీకుంట: మండల కేంద్రంలోని కొత్తరోడ్డు వద్ద గల కావమ్మ ఆలయానికి బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాబ్జాన్ రూ.10వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి మూడు రోజుల పాటు కావమ్మ, మారయ్య తిరుణాల జరుగుతుందని, తనవంతుగా విరాళం అందించానని చెప్పారు. అనంతరం బాబ్జాన్‌ను ఆలయ నిర్వాహకులు సత్కరించారు.

ప్రతి ఇంటా ఆనందం.. వైఎస్సార్‌సీపీ లక్ష్యం



ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కేతిరెడ్డికి హారతులు పడుతున్న మహిళలు

బత్తలపల్లి: సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలన్నదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం గుమ్మలకుంట గ్రామంలో ఆయన పర్యటించారు. ప్రతి ఇంటి వద్దకూ పథకాలు అందుతున్నాయా.. ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది.. అని అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి సానుకూల స్పందన రావడంతో.. ఈ పథకాలు ఇలాగే మీ ముంగిటకు రావాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. తప్పుడు హామీలతో మోసగించేందుకు వచ్చే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని సూచించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదలకు మేలు జరుగుతుంటే టీడీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని కేతిరెడ్డి అసహనం వ్యక్తం చేశారు. వృద్ధులు, దివ్యాంగులతో పాటు ప్రజలను ఇబ్బంది పెట్టడడమే ధ్యేయంగా చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారన్నారు. చంద్రబాబు, నిమ్మగడ్డ రమేష్‌తో పాటు మరికొందరు టీడీపీ నాయకులు స్వచ్ఛంద ముసుగులో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో వలంటీర్లను పింఛన్ పంపిణీకి ఈసీ దూరం పెట్టడం బాధాకరమన్నారు. వైఎస్సార్‌సీపీ తరపున ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, హిందూపురం ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను ఎన్నికల్లో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, సర్పంచు శారదమ్మ, ఉప సర్పంచు లింగమయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాం భూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డితో పాటు స్థానిక నాయకులు చిన్నశివారెడ్డి, శంకర్‌రెడ్డి, బీఏ శివారెడ్డి, వరిమడుగు కుళ్లాయిరెడ్డి, మల్లిరెడ్డి, వీరారెడ్డి, గోపాల్‌రెడ్డి, సీతారామిరెడ్డి, వెంకటరెడ్డి, కుమ్మర శ్రీనివాసులు, ఓబిలేసు, గంగయ్య, క్రిష్టా తదితరులు పాల్గొన్నారు.

జ్యోతుల ఉత్సవాలపై సమావేశం

అమడగూరు: మండల కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన చౌడేశ్వరీ అమ్మవారి జ్యోతుల ఉత్సవాల నిర్వహణపై శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఉగాది పండుగను పురస్కరించుకుని అమ్మవారిని ఆలయం నుంచి గ్రామాల ఊరేగింపుకు తీసుకెళ్తారు. 16 రోజుల పాటు గ్రామాల్లో పర్యటించి ఈ నెల 23న అమ్మవారు తిరిగి ఆలయానికి చేరకుంటారు. ఆ రోజు నుండి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభమై 30వ తేదీన ముగుస్తాయి. ఇందులో భాగంగానే ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. అలాగే ఆలయంలోని హుండీ కానుకలు లెక్కించారు. ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తమరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

జగ్జీవన్ ఆశయ సాధనకు కృషి



కదిరిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ధర్మవరం : సామాజిక సమానత్వం కోసం, బడుగుల అభ్యున్నతి కోసం పాటుపడిన మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతిని పుట్టపర్తి, ధర్మవరం, కదిరి, రాప్తాడు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు.

బడుగుల ఆశాజ్యోతి జగజ్జీవన్‌రామ్

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ధర్మవరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ సంఘం నాయకులతో కలసి ఎమ్మెల్యే జగ్జీవన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్ కృషి

కదిరి టౌన్: కదిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుత జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కులతో పాటు అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాదిక్ బాషా, పట్టణ అధ్యక్షులు జిలాన్, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ రామ్‌ప్రసాద్, ఓంప్రకాష్, శంకర్, మురళి, గోపాలకృష్ణ, సీనియర్ న్యాయవాది సీవీ కృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్ఎండీ ఇస్మాయిల్, కొమ్ము భాస్కర్, బత్తల వెంకటరమణ, జయచంద్ర, వేణు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ జయంతి

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తిలోని బీజేపీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే.. దాని ఫలాలలను అణగారిన వర్గాలకు అందించిన ఘనత జగ్జీవన్ రామ్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, కొండమరాజు, జ్యోతిప్రసాద్, బాలగంగాధర్, జ్యోతి ప్రసాద్, రామాంజనేయులు, నారాయణ, గంగిశెట్టి, కళ్యాణ్, నారాయణస్వామి శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అజాత శత్రువు జగ్జీవన్‌రామ్

పుట్టపర్తి అర్బన్: రాజకీయ, సామాజిక రంగాలలో ఒక వెలుగు వెలుగొందిన బాబూ జగ్జీవన్‌రామ్ అజాత శత్రువని అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి ఆర్డీఓ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అధికారులు మాట్లాడుతూ దళితులకూ ఓటు హక్కు కావాలని అప్పట్లో పోరాడిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారన్నారు. కార్యక్రమంలో ఏఓ వెంకటస్వామి, తహసీల్దార్లు వేణుగోపాల్, నాగభూషణ, డీటీలు నరసింహులు, మంజుల, మోహన్‌బాబు, సీనియర్ అసిస్టెంటు గంగాధర్, తరుణ్‌తేజ, ఆంజనేయులు ఉన్నారు.

బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

ధర్మవరం అర్బన్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్ అని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయ చంద్రారెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు ఉరుకుందప్ప, మల్లికార్జునరెడ్డిలు తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం యూటీఎఫ్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ పట్టణ నాయకులు రామకృష్ణనాయక్, ఆంజనేయులు, రాంప్రసాద్, సాయి గణేష్, హెచ్.రామంజినేయులు, నాగేశ్వర్‌రెడ్డి, వి.రామంజినేయులు, కృష్ణతేజ, వేణుగోపాల్, ప్రదీప్, ఉమామహేశ్వర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ మెజార్టీతో గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

పుట్టపర్తి రూరల్: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి అపర్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రశాంతి గ్రామం 19వ వార్డులో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల సంక్షేమం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న తన భర్త శ్రీధర్‌రెడ్డిని మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అర్బన్ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్ లక్ష్మీదేవి, మున్సిపల్ చైర్మన్ ఓబులపతి, వైస్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, కౌన్సిలర్లు పరశురాం నాయక్, సూర్యాగౌడ్, చెరువు భాస్కర్‌రెడ్డి, పవన్ కుమార్, సింగిల్‌విండో అధ్యక్షుడు రుషీకేశవరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి, నెడ్‌క్యాప్ మాజీ డైరెక్టర్ మాధవరెడ్డి, కత్తినాగిరెడ్డి, మహిళా రాష్ట్ర కార్యదర్శి సాయిలీలారెడ్డి, జిల్లా కార్యదర్శి కవిత, కన్యాకుమారి, నాయకులు బాబుల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఓబులేసు, పల్లా సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కేతిరెడ్డికి వస్తున్న ఆదరణ ఓర్వలేకే పిచ్చి రాతలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త నాగేంద్ర

ధర్మవరం: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక పచ్చ పత్రికలో పిచ్చి రాతలు రాశారని వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఉద్దండం నాగేంద్ర మండిపడ్డారు. తనపై దాడి జరిగితే «టీడీపీ కార్యకర్తపై దాడి» అని వక్రీకరించారన్నారు. ధర్మవరంలోని కేతిరెడ్డికాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ తాను రోడ్డుపై పడి ఉన్నప్పుడు సహాయం చేయబోయిన వైఎస్సార్‌సీపీ నాయకులపైనే దుర్భాషలాడానన్నారు. దీంతో వారు పోలీసులకు సమాచారం అందించారన్నారు. టీడీపీ నాయకులు పూర్తిగా విషయం తెలుసుకోకుండా తనకు సహాయం చేయడానికి వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులపై కక్షపూరితంగా టీడీపీ కార్యకర్తపై వైఎస్సార్‌సీపీ నాయకుల దాడి అంటూ అసత్య ప్రచారం చేశారని, వాస్తవాలు తెలుసుకోకుండా ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం ప్రచురించారని తెలిపారు. తాను వైఎస్సార్‌సీపీ కార్యకర్తేనని, తనకు ఎవరితోనూ విభేదాలు లేవని స్పష్టం చేశారు. 28వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ సరితాల బాషా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను టీడీపీ కార్యకర్తలుగా చెప్పుకునే దుస్థితిలో ధర్మవరం టీడీపీ ఉందని విమర్శించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు గిమ్మిక్కు రాజకీయాలు చేస్తున్నారన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దాం



తగరకుంట కేకే తండాలో ఎన్నికల ప్రచారం

కనగానపల్లి: రాప్తాడులో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామని ఆ పార్టీ నాయకులు, మండల ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. తగరకుంట పంచాయతీ పరిధిలోని కేకే తండా, పీకే తండాలలో శుక్రవారం వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించారు. టీడీపీ కూటమి నాయకులు ఇస్తున్న ఉత్తుత్తి హామీలు నమ్మకుండా వైఎస్సార్‌సీపీకే మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతి, అగ్రిబోర్డు చైర్మన్ వెంకటరాముడు, పార్టీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ జగదీష్‌గౌడ్, నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నారాయణస్వామి, పెద్దిరెడ్డి, మాధవరెడ్డి, చంద్రా, సుధాకర్‌రెడ్డి, ముత్యాలప్ప, పెదక్క, గోవిందురెడ్డి, శీనా, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.